www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 26 జనవరి 2023 5
ఏలూరు

తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ తలసేమియా భవనంలో 10 మంది చిన్నారులకు బుధవారం రక్తమార్పిడి నిర్వహించినట్లు జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సాహవంతమైన యువతీ యువకులు, ఉద్యోగులు, విద్యార్థులు ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి తలసేమియా చిన్నారులను ఆదుకోవాలని కోరారు. తలసేమియా చిన్నారులతోపాటు వారి తల్లిదండ్రులకు 30 మందికి ఉచిత భోజనం ఏర్పాటు చేసిన దాత రామ్, శౌర్యతేజలను అభినందించారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి బి.బెన్నీ, డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కె.వరప్రసాదరావు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఐసి ప్రయివేటీకరణ దారుణం

ఎఓఐ బ్రాంచి మహాసభలో ఎంఎల్‌సి షేక్ సాబ్జీ

ప్రజాశక్తి - ఏలూరు

కేంద్ర ప్రభుత్వానికి ప్రతియేటా రూ.లక్షల కోట్లు డివిడెంట్ల రూపంలో ఆదాయం సమకూరుస్తున్న ఎల్ఐసిని ప్రయివేటీకరించడం దారుణమని ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ అన్నారు. ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ (ఎఒఐ) ఏలూరు బ్రాంచి యూనియన్ మహాసభ యూనియన్ అధ్యక్షులు పి.రామప్రసాద్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాబ్జీ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత కాంగ్రెస్ ప్రభుత్వం కంటే వేగంగా ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులన్నీ అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారన్నారు. అందుకే కరోనా సమయంలోనూ అంబానీ, అదానీ ఆస్తులు వంద రెట్లు అధికంగా పెరిగాయని తెలిపారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టి.కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జి.రవికిషోర్ మాట్లాడుతూ ఏలూరు బ్రాంచి యూనియన్ సభ్యత్వం, కార్యకలాపాలు రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉన్నాయన్నారు. సభలో తొలుత ఏలూరు యూనియన్ కార్యదర్శి తాళం సురేష్ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. కోశాధికారి వైఎస్.కనకారావు అకౌంట్స్ వివరాలు తెలిపారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు జి.విజయభాస్కర్, ఉపాధ్యక్షులు పి.సాంబశివరావు, యూనియన్ గౌరవాధ్యక్షులు పి.కిషోర్, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం డివిజన్ కార్యదర్శి ఐవి.సుధాకర్ తదితరులు మాట్లాడారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డివి.రామకృష్ణ, ఎన్‌సి జోనల్ మెంబర్ బి.రామ్మోహనరావు, భీమడోలు బ్రాంచి అధ్యక్షులు కమ్మెల సుబ్బారావు, సెక్రటరీ టి.శ్రీనివాసరావు, ఎస్‌డిఎం బి.ప్రసాద్‌రావు, ఎంఎం బివి.కళ్యాణ్, ఎస్ఎం నున్న నాగేశ్వరరావు, సీనియర్ బ్రాంచి మేనేజర్ ఎం.కృష్ణారావు, యూనియన్ రాజమండ్రి డివిజన్ అధ్యక్షులు వై.విశ్వేశ్వరరావు, సెక్రటరీ కె.నాగిరెడ్డి తదితరులు మాట్లాడారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి షేక్ సాబ్జీ

అర్హులంతా ఓటర్లుగా నమోదు కావాలి

కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధంలాంటిదని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక కలెక్టరేట్ వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహనా ర్యాలీని ఆయన జెండాఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుంచి ఇండోర్ స్టేడియం, స్టేట్ బ్యాంక్, ఎస్‌పి కార్యాలయం మీదుగా కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఓటుహక్కుపై ప్రతి ఒక్కరిలో అవగాహన, చైతన్యం, ఓటుహక్కు ఆవశ్యకతను తెలియజేసేందుకే ప్రతియేటా ఓటర్లకు అవగాహన కల్పించడానికి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు కావడంతోపాటు ఎన్నికల సమయంలో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ ఓటుహక్కు ఆవశ్యకతను తెలుసుకునేలా యువతను ప్రభావితం చేయాలన్నారు. సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, సగటు పౌరుడిగా తమ ప్రాథమిక కర్తవ్యాలను నిర్వర్తించాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అన్నారు. దరఖాస్తు ఫారం-6 ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. ఎన్నికలకు ముందుగానే ఓటర్ల జాబితాలో నమోదు కావాలన్నారు. జిల్లాలో ఇంతవరకు 15,86,077 మంది ఓటర్లుగా నమోదయ్యారన్నారు. వీరిలో 7,78,850 మంది పురుషులు, 8,07,114 మంది మహిళలు ఉన్నారన్నారు. 18-19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు 11,370 మంది ఉన్నారన్నారు. ఓటు హక్కును సక్రమంగా వినియోగించటం ద్వారా మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఎవిఎన్ఎస్.మూర్తి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ బాపిరాజు, ఏలూరు తహశీల్దార్ సోమశేఖర్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఎల్‌వి.సాగర్ పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రసన్నవెంకటేష్

కలెక్టర్‌ను కలిసిన ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు

ఐసిడిఎస్ సూపర్‌వైజర్లకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి - ఏలూరు

మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఏలూరు జోన్ పరిధిలో కొత్తగా నియమితులైన 86 మంది గ్రేడ్-2 సూపర్‌వైజర్లు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం కొత్తగా నియమితులైన గ్రేడ్-2 సూపర్‌వైజర్లు జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ వారిని అభినందించి మాట్లాడుతూ మహిళా శిశుసంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చిత్తశుద్ధితో పారదర్శకంగా మహిళలు, చిన్నారులకు అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జోన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కె.ఉమారాణి, ప్రాజెక్ట్ డైరెక్టర్ కెవిఎల్.పద్మావతి, విస్తరణాధికారి వి.మల్లిక, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్‌ను శాశ్వతంగా అమలు చేయాలి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయాలని కెవిపిఎస్, దళిత, ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సబ్‌ప్లాన్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి ఉపప్రణాళిక చట్టం కాల పరిమితి ముగుస్తున్న సందర్భంగా శాశ్వతంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి ప్రణాళిక నిధులను ఇతర శాఖలకు మళ్లించొద్దని డిమాండ్ చేశారు. సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించకూడదని చట్టంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి, గోరుముద్ద, జగనన్న ఆసరా, రైతు భరోసా, ఇతర పథకాలకు మళ్లించడంపై అసహనం వ్యక్తం చేశారు. ఇది ఎస్‌సి, ఎస్‌టిలను చట్టపరంగా మోసం చేసినట్లేనన్నారు. ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, లేనిపక్షంలో ఎస్‌సి, ఎస్‌టిల వ్యతిరేకిగా వైసిపి ప్రభుత్వం మిగిలిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సిఎం జగన్ ఎస్‌సి, ఎస్‌టిలను నిర్లక్ష్యం చేస్తున్నారని, సబ్‌ప్లాన్ నిధులను వేరేవాటికి ఖర్చుచేయడం వల్ల చట్టం నీరుగారిపోతుందన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సూర్యకిరణ్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి నిరుద్యోగులు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. ఎస్‌సి కార్పొరేషన్ నిధులను నిలిపివేయడం వల్ల 2019 నుండి సమస్య చాలా తీవ్రంగా ఉందని తెలిపారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసేవారన్నారు. 2019 నుంచి రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారి ఆగ్రహానికి ప్రభుత్వం గురుగాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

ప్రజాశక్తి - ముసునూరు

భూమి లేని నిరుపేదలకు ఆటవీ పోరంబోకు, డిఫారం భూములను పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రమణక్కపేటలోని సర్వే నెంబరు 266/2లో 81.35 ఎకరాల భూమి ఉందని, ఆ భూమిని వ్యకాస ఆధ్వర్యంలో పరిశీలించారు. ఆనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఆ భూమిని కుల, మత, వర్గం అనే తేడా లేకుండా, సెంటు భూమిలేని నిరుపేద కుటుంబాలకు పంచాలని డిమాండ్ చేశారు.

నేడు రైతుయాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ముసునూరు

జిల్లా కేంద్రమైన ఏలూరులో ఈనెల 26న జరిగే రైతుయాత్రను (ట్రాక్టర్ల ర్యాలీ) జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పామర్తి శ్రీనివాసరావు, కార్యదర్శి సిహెచ్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించే పంటల ధరలను పక్కన పెట్టి, కార్పొరేట్ సంస్థలకు అధిక లాభాలు కట్టబెట్టేందుకు అన్నివిధాలా కృషి చేయడం దారుణమన్నారు. ప్రభుత్వాలు రైతులను ఎప్పటికప్పుడు మోసగిస్తూనే ఉన్నాయన్నారు. ట్రాక్టర్ల ర్యాలీకి ముసునూరు మండలంలోని 16 గ్రామాల రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నగరపంచాయతీ సమస్యల పరిష్కారానికి కృషి

నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి నగర పంచాయతీ అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర అన్నారు. నగర పంచాయతీకి బుధవారం విచ్చేసిన ఆయన పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పట్టణంలోని పలుసమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మరుగుదొడ్లు లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, వీటి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిరుపయోగంగా ఉన్న బస్‌స్టేషన్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని, సెంట్రల్ లైటింగ్, రైతు బజార్ అభివృద్ధి, రోడ్లు, డ్రెయినేజీలపై ప్రత్యేకదృష్టి సారించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ కమిషనర్ ఎన్.రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - కుక్కునూరు

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఎనిమిదేళ్లుగా ముంపు మండలాల్లో నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, వారికి పరిహారం ఇవ్వకుండా గిరిజనుల జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి విమర్శించారు. బుధవారం సిపిఎం కుక్కునూరు, వేలేరుపాడు మండల కమిటీల సంయుక్త సమావేశం స్థానిక సుందరయ్య భవనంలో జరిగింది. ముఖ్యఅతిథి రవి మాట్లాడుతూ ఏళ్లు గడుస్తున్నా ముంపు మండలాల్లోని నిర్వాసితుల సమస్యలు తీరడం లేదన్నారు. ఓవైపు ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నా ఆ ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు పరిహారం, పునరావాస కాలనీల నిర్మాణంపై ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. గోదావరి వరదలకు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో ఇళ్లు వదిలి చెల్లాచెదురైనా బాధితులకు రూ.రెండు వేలు నగదు, ఐదు కిలోల బియ్యం ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. ఐదు నెలలైనా ఇంటి నష్ట పరిహారం ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. సర్వేల పేరుతో కాలంగడపకుండా 41.15 మొదటి కాంటూర్లోని ఎనిమిది గ్రామాలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి నిర్వాసితుడికీ రూ.10 లక్షలు పరిహారం చెల్లించి నిర్వాసితులను పునరావాస కాలనీలకు తరలించాలని, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, వెంకటాపురం నుండి లంకాలపల్లి వరకు ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిర్వాసితులను ఏకం చేసి ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో వేలేరుపాడు, కుక్కునూరు మండల కార్యదర్శులు డి.రమేష్, వై.నాగేంద్రరావు, నాయకులు మడివి దుర్గారావు, పి.లక్ష్మయ్య, బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరులో..

బుట్టాయగూడెం:పోలవరం ప్రాజెక్టు ముంపు నిర్వాసితులకు భూమికి భూమి సమస్య పరిష్కరించాలని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, ప్రతి పునరావాస కాలనీలో శ్మశాన వాటిక వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కోట రామచంద్రపురం ఐటిడిఎ వద్ద నిర్వాసితులు బుధవారం ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి.సుధాకర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. నేటికీ భూమికి భూమి, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు. పునరావాస కాలనీల్లో సదుపాయాల్లేవన్నారు. ఈ ధర్నాలో నేతలు డి.సురేష్, పి.శ్రీనివాస్, కెవి.రమణ, కె.రాఘవ, ఎస్.రామ్మోహన్, వెట్టి సుబ్బన్న, వెట్టి భారతి, మూలెం రాంబాబు, సుంద్రు బాబూరావు, వేట్ల రాజారెడ్డి తదితరులు నాయకత్వం వహించారు.

బుట్టాయగూడెంలో..

31న సమరయాత్ర సభను జయప్రదం చేయాలి

విద్యార్థి, యువజన సంఘాల నేతలు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకు విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన సమర యాత్రను జయప్రదం చేయాలని ఆయా సంఘాల నేతలు పిలుపునిచ్చారు. బుధువారం పిడిఎస్‌యు ఆధ్వర్యాన నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు కాకి నాని, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.లెనిన్, ఎఐవైఎఫ్ నాయకుడు యు.హేమశంకర్ మాట్లాడారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకు యువజన, విద్యార్థి సంఘాల సమర యాత్ర ఈ నెల 25న హిందూపురం నుండి యాత్ర ప్రారంభమైందని, ఇది మన జిల్లా మీదుగా ఫిబ్రవరి 4న శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురంలో ముగుస్తుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రానికి ప్రత్యేక హోదాతోపాటు రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని, కేంద్ర విద్య, వైద్య సంస్థలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యాత్ర ఈ నెల 30న ఏలూరు చేరుకుంటుందని, 31వ తేదీ ఉదయం 10 గంటలకు ఫైర్ స్టేషన్ సెంటర్లో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ యాత్రకు విద్యార్థులు,యువకులు, మేధావులు ,రాజకీయాలకు అతీతంగా పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మద్దతు పలకాలని కోరారు. సమావేశంలో ఎఐవైఎఫ్ నాయకులు దస్తగిరి, పిడిఎస్‌యు నాయకులు ఎం.క్రాంతి, టి.శివ, టి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో నేతలు

బాలికా సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - ఏలూరు

బాలికా సంరక్షణ అందరి బాధ్యత అని బాలవికాస్ భారతి ఫౌండర్, ప్రెసిడెంట్ కట్టా సత్యనారాయణ అన్నారు. స్థానిక పవర్‌పేటలోని ఎవిఆర్ విజ్ఞాన కేంద్రంలో బాలవికాస్ భారతి, ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బాలికా సంరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టా సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటికి వెలుగు ఆడపిల్లలే అని అన్నారు. ముఖ్యఅతిథి ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్థిక కారణాలే ఆడపిల్ల చదువుకు ఆటంకంగా ఉన్నాయని, వారికి మంచి భవిష్యత్, రక్షణ, సంక్షేమం చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన, ప్రభుత్వాలపైన ఉందన్నారు. మరో ప్రతినిధి కూన కృష్ణారావు మాట్లాడుతూ నేడు బాలల అక్రమ రవాణా, వారిపై లైంగిక వేధింపులు పెరగడం ఆందోళనకరమన్నారు. వీటి నుంచి వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం పాడవుతుందని, గర్భసంచి సమస్యలు తలెత్తి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ సందర్భంగా బాలికలకు పౌష్టికాహారం ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో మాతృదేవోభవ సంస్థ అధ్యక్షులు సత్యనారాయణ, మానవత సంస్థ నాయకులు పి.రత్నాకర్‌రావు, అజయ్ బాబు, బాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అధునాతన టెక్నాలజీతో నిమ్మ గ్రేడింగ్

ప్రజాశక్తి - పెదవేగి

నాణ్యమైన నిమ్మ ఉత్పత్తులను అధునాతన టెక్నాలజీతో గ్రేడింగ్ చేయడం ద్వారా నిమ్మరైతులు తగిన గిట్టుబాటు ధర పొందొచ్చని దెందులూరు ఎంఎల్ఎ కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. లక్ష్మీపురంలోని దెందులూరు మార్కెట్‌యార్డ్‌లో రైతుల సౌకర్యార్థం మార్కెట్ కమిటీ కొనుగోలు చేసిన నిమ్మకాయల గ్రేడింగ్ మిషన్‌ను ఎంఎల్ఎ అబ్బయ్యచౌదరి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నిమ్మ ఉత్పత్తుల ఎగుమతిలో దెందులూరు మార్కెట్ కమిటీ ప్రథమస్థానంలో ఉందన్నారు. దెందులూరు నియోజకవర్గ పరిధి రైతులకు మార్కెట్ కమిటీ మెరుగైన సేవలందిస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో దెందులూరు మార్కెట్ కమిటీలో రైతుల ఉత్పత్తుల నిల్వలకు కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు కూడా చేయనున్నామని తెలిపారు. మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మరిన్ని మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషిచేస్తానని ఎంఎల్ఎ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదవేగి ఎంపిపి తాతా రమ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మేకా లక్ష్మణరావు, పెదవేగి సోసిటీ ఛైర్‌పర్సన్ పెనుమాక వెంకట సుబ్బారావు, పెదవేగి మండల సచివాలయాల కన్వీనర్ కె.సతీష్, డిసిసిబి డైరెక్టర్ తాతా సత్యనారాయణ, కొనకళ్ల వెంకన్న, రైతులు ఆలపాటి రంగారావు పాల్గొన్నారు.

డ్రగ్స్ నియంత్రణకు పటిష్ట కార్యాచరణ

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపేందుకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో బుధవారం మాదకద్రవ్యాల నియంత్రణ, బాలల అక్రమ రవాణా నిర్మూలనపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగం, బాలల అక్రమ రవాణాను కూకటివేళ్లతో సహా నిర్మూలించేందుకు సంబంధిత శాఖలు ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ఫ్లెక్సీల ద్వారా ప్రచారంతో పాటు అవగాహనా సమావేశాలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాలు సేవించే లక్షణాలు కలిగిన వారిని గుర్తించేందుకు పేరెంట్స్ కమిటీలు, బోధనా సిబ్బంది చర్యలు తీసుకోవాలని, మాదకద్రవ్యాల బారిన పడిన వారికి ఆ మహమ్మారి నుండి బయటకు తీసుకువచ్చేందుకు డీ అడిషన్ కేంద్రాల్లో చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ పరిధిలో 14 నుండి 18 సంవత్సరాల్లోపు వయస్సు కలిగి బడి మానివేసిన పిల్లలపై మహిళా పోలీసులు సర్వే చేసి, వారు మాదకద్రవ్యాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి జిల్లాను మాదకద్రవ్యరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రతీ ఔషధ దుకాణాల్లోను సీసీ టీవీలు తప్పనిసరిగా ఉండాలని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా వివిధ వ్యాధుల నివారణకు వినియోగించే మత్తు మందుల అమ్మకాలపై, అనధికారికంగా ఔషధాలు విక్రయించే ఔషధ దుకాణాలపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఆర్‌బిఎస్‌కె ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ మానస మాట్లాడుతూ బాలలు మాదకద్రవ్యాల బానిసలు కాకుండా చూడాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

రిపబ్లిక్ డే వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

74వ గణతంత్ర దినోత్సం సందర్భంగా ఏలూరులో జిల్లా కేంద్రమైన పతాకావిష్కరణ, పెరేడ్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏలూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌ను మువ్వన్నెల జెండాలతో అలంకరించారు. బుధవారం జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌శర్మ, జాయింట్ కలెక్టర్ అరుణ్‌బాబు, ఆర్‌డిఒ పెంచలకిషోర్, తహశీల్దార్ సోమశేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీస్ సిబ్బంది నిర్వహించిన రిహార్సల్స్‌ను అధికారులు పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. దిశ పోలీస్ స్టేషన్, పోలీస్ పెట్రోలింగ్ వాహనాల ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ఏలూరు పోలీస్ పెరేడ్ మైదానంలో కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. అనంతరం 9.05 గంటలకు పోలీస్ గౌరవ వందన స్వీకరణ, 9.15 గంటలకు కలెక్టర్ సందేశం, 9.30 గంటలకు పోలీసు కవాతు, 10 గంటలకు ప్రగతి శకటాల ప్రదర్శన, 10.20 గంటలకు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన, 10.45 గంటలకు విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, 11.15 గంటలకు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబరచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు ప్రదానం నిర్వహించనున్నారు.

సర్పంచిని కలిసిన విద్యార్థులు

రైతులకు అవగాహన పెంచాలి

పాలసానిపల్లి సర్పంచి షేక్ రహీమాబేగం హసేన

ప్రజాశక్తి - భీమడోలు

వ్యవసాయ అవగాహన, పని అనుభవ కార్యక్రమం కింద పాలసానిపల్లి గ్రామానికి వచ్చిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు తాము విద్యాపరంగా నేర్చుకున్న అంశాలను రైతులకు తెలియజేసి నాణ్యమైన అధిక దిగుబడులు సాధించేలా సహకరించాలని ఆ గ్రామ సర్పంచి షేక్ రహీమాబేగం హసేన కోరారు. రాజమండ్రి వ్యవసాయ కళాశాలలో బిఎస్‌సి (ఆనర్స్) అగ్రికల్చర్ నాలుగో సంవత్సరం చదువుతున్న ఐదుగురు విద్యార్థులు నాగరాజు, శివ, మధుసూదన్, పర్థీవరాజు, స్వామి తమ విద్యాభ్యాసంలో భాగంగా అధ్యయనం కోసం పాలసానిపల్లి గ్రామానికి వచ్చారు. నాలుగు నెలల పాటు వీరు ఇక్కడే ఉండి రైతులతో మమేకమవుతారు. వివిధ పంటలు సాగు చేసే కొన్ని వ్యవసాయ క్షేత్రాలను దత్తత తీసుకుని రైతులతో కలిసి పని చేస్తారు. తాము నేర్చుకున్న అంశాలను రైతులకు వివరిస్తారు. అదేవిధంగా రైతులను వారి అనుభవాలను అడిగి తెలుసుకుంటారు. ఈ నేపథ్యంలో ఏరువాక కేంద్రానికి చెందిన సమన్వయకర్త కె.ఫణికుమార్, శాస్త్రవేత్త ఎం.నాగేంద్రబాబు గైడ్‌లుగా వ్యవహరించనున్నారు. అధ్యయన కార్యక్రమంలో భాగంగా బుధవారం పాలసానిపల్లి వచ్చిన విద్యార్థులు వ్యవసాయ శాఖ భీమడోలు సహాయ సంచాలకులు డాక్టర్ పి.ఉషారాజకుమారి, మండల వ్యవసాయాధికారి ఉషారాణితో మాట్లాడారు. వారికి తమవంతు సహకారం అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

కొల్లేరుపై హామీల పట్ల సిఎం సానుకూలం

కైకలూరు ఎంఎల్ఎ డిఎన్ఆర్

కైకలూరు రూరల్: నియోజకవర్గంలో కొల్లేరు ప్రజల సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించేందుకు సిఎం సానుకూలంగా స్పందించారని ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జగన్మోహన్‌రెడ్డిని కలిసి నియోజకవర్గ అభివృద్ధి, చేపట్టి కొనసాగుతున్న పనులు, ఇంకా ప్రారంభించాల్సిన పనులకు సంబంధించిన నిధులు తదితర అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని ఎంఎల్ఎ తెలిపారు. నియోజకవర్గంలో ఆర్అండ్‌బి రోడ్ల నిర్మాణానికి త్వరలో నిధుల మంజూరుకు సిఎం హామీ ఇచ్చారని, కొల్లేరు రెగ్యులేటర్ల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన తేదీ నిర్ణయించి కైకలూరు వస్తానన్నారని వివరించారు. అలాగే నియోజకవర్గంలో ఇంకా మిగిలిన ఉన్న జగనన్న లేఅవుట్ల పూడిక పనులు వెంటనే చేపట్టాలని సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారని, ఫిబ్రవరిలో డంపింగ్ యార్డ్, మంచినీటి చెరువు, శ్మశానం కోసం భూసేకరణ చేసిన 30 ఎకరాల భూముల రైతులకు రూ.5.04 కోట్లు చెల్లించాలని ఆదేశించారని తెలిపారు. త్వరలో ఫిషరీస్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని, కొల్లేటి పరిసర ప్రాంతాల్లో కాలుష్య నియంత్రణకు, ఆక్వా ఆధారిత పరిశ్రమల స్థాపనకు గ్రీన్, ఆరెంజ్ జోన్లు ఏర్పాటు చేసి అనుమతులిస్తామని చెప్పారన్నారు. కొల్లేరు మిగులు భూములను తేల్చడానికి త్వరలో సర్వే చేపడతామని ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చారన్నారు. ఎంఎల్ఎ వెంట ఆయన కుమారులు ఆది వినయ్ కుమార్, వీర శ్యామ్ ఫణి కుమార్ ఉన్నారు.


సిఎం కలిసిన ఎంఎల్ఎ డిఎన్ఆర్

'యువగళం'ను జయప్రదం చేయాలి

గణపవరం:నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని టిడిపి ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ఉండ్రు నరసన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం పిప్పరలో టిడిపి ఎస్సి సెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో యువగళం పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈనెల 27 నుండి జరిగే పాదయాత్రలో మండలం నుండి యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ సంజీవరావు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రను అడ్డుకుంటే వైసిపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు పి.యుగంధర్, ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి డి.సోమరాజు, మండల అధ్యక్షులు ఎస్.ఆశీర్వాదం, ఎస్సి సెల్ నిడమర్రు మండల అధ్యక్షులు బాబూరావు, మాజీ ఎంపిటిసి జి.బాబూరావు, నరేంద్ర, కరుణానిధి, చిన్నదర్మయ్య, సీతారాములు, నరేష్, ఏసురత్నం పాల్గొన్నారు.

ఆలపాటి జయంతి సందర్భంగా
మృదంగ విద్వాంసునికి సత్కారం

ఏలూరు:అంబికా దర్బార్ బత్తి వ్యవస్థాపకులు ఆలపాటి రామచంద్రరావు 97వ జయంతి సందర్భంగా స్నేహం అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ మృదంగ విద్వాంసులు, ఏలూరుకు చెందిన నేరెళ్ల ఫణికుమార్‌ను ఘనంగా సత్కరించారు. శాలువ, జ్ఞాపిక, రూ.ఆరు వేల నగదుతో అంబికా ప్రసాద్, అంబికా రాజా, కళారత్న కెవి.సత్యనారాయణ కలిసి ఘనంగా సన్మానించారు. ఆలపాటి రామచంద్రరావుకు కళాకారులు అంటే అమితమైన ప్రేమ ఆదరణ. ఎంతోమంది కళాకారులను వారిసంస్థ ద్వారా ప్రోత్సహించారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం వారి జన్మదినోత్సవం సందర్భంగా అంబికా దర్బార్‌బత్తి, ఆలపాటి రామచంద్రరావు కాపీరం, ఆర్ఆర్ మ్యూజిక్ ఆధ్వర్యంలో ఎంతోమంది కళాకారులను ప్రోత్సహించి సత్కరించారు. ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఆలపాటి రామచంద్రరావు జయంతి సందర్భంగా ప్రతీ సంవత్సరం అంబికా కుటుంబం కళాకారులను సన్మానిస్తోంది. ఈ కార్యక్రమంలో ఏలూరుకు చెందిన టివిఎస్, మజ్జి కాంతారావు, ఎంటివి సత్యకుమార్, నరసింహారావు, పాదర్ బాల, త్రినాథ్ రాజా, సుబ్బరాజు, తల్లాప్రగడ సుబ్బారావు, ప్రముఖులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు టిడిపి అండ

ప్రజాశక్తి - చింతలపూడి

కార్యకర్తలు, నాయకులకు టిడిపి అండగా ఉంటుందని పార్టీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సొంగా రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి గణేష్ కాలనీకి చెందిన షేక్ బుజ్జి ఐబీవల కేన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకుని రూ.పది వేలు ఆర్థిక సహాయం చేశారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయంసాధించి మంచిరోజులు రాబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద సయ్యద్ దోలా యాకూబ్ వలి, స్థానిక ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

28న పన్ను వసూలుకు ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి - భీమడోలు

ఈనెల 28న పన్ను వసూలుపై ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రాఘవన్ తెలిపారు. ఇంటి పన్ను రూ.మూడు కోట్ల ఐదు లక్షల 20,712 బకాయి ఉందని, ఇందులో రూ.99 లక్షల16,198 అంటే 32.49 శాతం వసూలైందన్నారు. ఇక పన్నేతర రూపంలో కోటి 46 లక్షల 53,860 వసూలు కావాల్సి ఉందని, 22.34 శాతం అంటే రూ.32 లక్షల 73,315 మాత్రమే వసూలైందన్నారు. ఈ క్రమంలో పన్ను వసూలు వేగవంతం చేస్తున్నామని ఎంపిడిఒ తెలిపారు.

బ్రాయిలర్ పౌల్ట్రీ ప్రారంభం

ప్రజాశక్తి - చాట్రాయి

జర్మనీ టెక్నాలజీతో నిర్మించిన బ్రాయిలర్ పౌల్ట్రీ ఫామ్‌ను నూజివీడు మాజీ ఎంఎల్‌ఎ, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు బుధవారం మండలంలోని చీపురుగూడెంలో ప్రారంభించారు. ఆ గ్రామానికి చెందిన టిడిపి నేత బొట్టు లక్ష్మణచారి ఫామ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చీపురుగూడెం గ్రామ టిడిపి అధ్యక్షులు తమ్మిశెట్టి లక్ష్మణరావు, పార్టీ నూజివీడు మండల అధ్యక్షులు ముసునూరు రాజా, నాయకులు యనమదల సత్యనారాయణ(నాని), వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

ప్రజాశక్తి - గణపవరం

స్థానిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుడిజన సర్వీసుల శాఖ సెల్‌వెల్ మేనేజర్ పివిఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి, సెల్‌వెల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి కె.జానకిరెడ్డి, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎఆర్.విజయకుమార్, అధ్యాపకులు టి.అక్బర్‌రాజు. కె.స్వరూపారాణి, జి.వెంకటరావు, జి.శారదావేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి చిననక్షత్రరావు పాల్గొన్నారు.

కొనసాగిన గడపగడపకూ మన ప్రభుత్వం

జంగారెడ్డిగూడెం: మండలంలోని పుట్లగట్లగూడెంలో గడపగడపకూ మనప్రభుత్వ కార్యక్రమం బుధవారం కొనసాగింది. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలిజా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల పలువురు తమ గ్రామంలో రోడ్లు, డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలని ఎంఎల్‌ఎను కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ త్వరలో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొదమ జ్యోతి, జెడ్‌పిటిసి సభ్యులు పి.బాబ్జీ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వృద్ధులకు 'జనబంధు' చేయూత

ఆగిరిపల్లి:నరసింగపాలెంలో జనబంధు స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో 38 మంది వృద్ధులకు, వికలాంగులకు నెలకు రూ.500 చొప్పున పింఛన్లు బుధవారం అందజేశారు. సంస్థ వ్యవస్థాపకులు టీటి నాగేంద్రరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు టి.జగన్మోహనరావు, పి.శ్రీనివాసరావు, సిహెచ్.ప్రకాశరావు, బి.నాగేశ్వరరావు, టి.రత్నశేఖర్, కె.బాబూరావు, బి.నరేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - కామవరపుకోట

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దారుకు బుధవారం వినతిపత్రం అందించారు.

నేరాలు - ఘోరాలు

పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లిలోని బిసి ప్రభుత్వ బాలుర వసతిగృహ విద్యార్థి రైలుకింద పడి బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మంగళవారం కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం దోసపాడు రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కోర్నిపాడుకు చెందిన మోదడ్డ కృష్ణబాబు, రజని దంపతుల కుమారుడు తేజకుమార్(15) హాస్టల్లో ఉంటూ స్థానిక హైస్కూల్లో పదోతరగతి చదువుతున్నాడు. ఈనెల 13వ తేదీన సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లి తిరిగి ఈనెల 23వ తేదీ సాయంత్రం హాస్టల్‌కు వచ్చాడు. ఆ రాత్రి తోటివిద్యార్థులతో కలిసి సరదాగా గడిపాడు. అయితే ఆ సమయంలో తనకు చనిపోవాలని ఉందని అందుకే తోటి విద్యార్థులతో అన్నట్లు పలువురు చెబుతున్నారు. 24వ తేదీ ఉదయం విద్యార్థులతో కలిసి బడికి వెళ్లిన తర్వాత ఇంటికి వెళ్లాలంటూ నెట్‌వాచ్‌మెన్ అంజనేయులను సెలవు లెటర్ ఇచ్చి బయలుదేరి ఇంటికి వెళ్లాడు. ఇంటికి వచ్చిన కుమారుణ్ణి చూసి తల్లిదండ్రులు అప్పుడే ఎందుకు వచ్చావంటూ మందలించారు. దీంతో హాస్టల్‌కు తిరిగి వెళ్లిపోతున్నానంటూ బయలుదేరి మార్గమధ్యలో ఉన్న దోసపాడు రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలపై తలపెట్టి ఆత్మహత్యకు పాల్పడాడు. గమనించిన స్థానికుల కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. గుడివాడ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తేజకుమార్ మృతితో ముదినేపల్లిలో విషాదఛాయలు అలముకున్నాయి. హాస్టల్లో, స్కూల్లో తోటి విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. చిన్నలో చురుగ్గా ఉంటూ రాణించేవాడని, తోటి విద్యార్థులతో కలిసిమెలిసి ఉండేవాడని, ఉపాధ్యాయుల పట్ల ఎంతో గౌరవం ఉండేవాని విద్యార్థులు, ఉపాధ్యాయులు చెబుతున్నారు. విద్యార్థి మృతితో బుధవారం పాఠశాలకు సెలవు ప్రకటించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజా పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

ప్రలోభాలకు ఓటును దుర్వినియోగం చేయొద్దు

ప్రజాశక్తి - విలేకరులు

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అమూల్యమైనదని, అలాంటి హక్కును ప్రలోభాలకు గురికాకుండా బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికి వినియోగించాలని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బుధవారం ఓటుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలీలు, సభలు, సమావేశాలు, మానవహారాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఓటు విలువను తెలియజేశారు. పలుచోట్ల సీనియర్ ఓటర్లను సత్కరించారు. కొత్త ఓటర్లకు అభినందనలు తెలిపారు.

ఏలూరు : అర్హత కలిగిన ప్రతీ పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎవిఎన్ఎస్.మూర్తి చెప్పారు. బుధవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన 'జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని' జ్యోతి ప్రజ్వలన చేసి డిఆర్‌ఒ ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది, బిఎల్‌ఒలు, పలువురు విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ ఓటు ప్రాధాన్యతను అందరికీ తెలియజేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. దేశ భవిష్యత్‌ను నిర్దేశించే ఓటు హక్కు ఎంతో కీలకమైందని, ఎన్నికల్లో తమ ఓటు హక్కును యువతీ యువకులు తప్పక వినియోగించుకోవాలన్నారు. ఏలూరు జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 15 లక్షల 86 వేల 077 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ఇటీవల బాలబాలికలకు నిర్వహించిన వక్తృత్వ పోటీల విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం సీనియర్ ఓటర్లను సత్కరించారు. కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ బాపిరాజు, ఏలూరు తహశీల్దారు సోమశేఖర్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు ఎల్.విద్యాసాగర్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది లక్ష్మీనారాయణ, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

దెందులూరు:ఓటు హక్కు ద్వారా సరైన వ్యక్తిని ఎన్నుకోవడం సమాజానికి ఉపయోగకరంగా ఉంటుందని తహశీల్దార్ ఎన్‌వి.నాంచారయ్య అన్నారు. బుధవారం స్థానిక పదోవార్డులో బిఆర్అండ్‌డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నర్సింగ్ కళాశాల విద్యార్థులు, అధికారులు మానవహారంగా ఏర్పడి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మి, ఎంఇఒ సిహెచ్.బుధవాస్, నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ నూకరాజు, ఉపాధ్యాయరాలు లావణ్య, విద్యార్థినులు పాల్గొన్నారు. తొలుత ఓటుహక్కు వినియోగించుకునే విధానాన్ని పాటల రూపంలో విద్యార్థులు వివరించారు.

చింతలపూడి :బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడానికే ఓటు హక్కును వినియోగించాలని డిఆర్‌డిఎ పీడీ కె.విజయరాజు యువతకు సూచించారు. స్థానిక కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణజ్యోతి, డిప్యూటీ తహశీల్దార్ సురేంద్ర, ఎంపిపి రాంబాబు పాల్గొన్నారు.

భీమడోలు:ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని తహశీల్దార్ షంషుద్దీన్ కోరారు. భీమడోలులో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్లను ఘనంగా సత్కరించారు. నూతన ఓటర్లను అభినందించారు. వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ వేసిన రంగవల్లులను అతిథులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రాఘవన్, డిఇఒ సత్యనారాయణ, భీమడోలు సర్పంచి పి.సునీతా మాన్‌సింగ్ పాల్గొన్నారు. అంబర్‌పేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి కె.రామయ్య పాల్గొన్నారు.

చాట్రాయి : ఓటర్ల దినోత్సవం సందర్భంగా పోలవరం జిల్లాపరిషత్ హైస్కూల్లో ఓటు గుర్తు రూపంలో కూర్చుని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కేశవరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరి, పాకాల రత్తయ్య, ఎస్.నీలిమ పాల్గొన్నారు. చాట్రాయిలో సర్పంచి దామెర ఉష ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్.విశ్వనాథరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ జి.ఎలీషా అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి జాతీయరహదారిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులతో కలిసి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మంగతాయారు, ఎంపిపి కొర్స పొసమ్మ, వైస్‌ఎంపిపి సోమగని శ్రీనివాస్, ఎంపిటిసి సున్నం సురేష్, సంధా ప్రసాద్, ఉప్పల రాంపండు, కొప్పుల సత్యనారాయణ, బోధ శ్రీనివాస్, కక్కిరాల రాము, కె.రాముడు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

ముసునూరు : ఓటు హక్కును వృథా చేయొద్దని ఎంపిడిఒ జి.రాణీ అన్నారు. ముసునూరు హైస్కూల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఆనంతరం ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్ తమ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

జంగారెడ్డిగూడెం : అర్హులు తప్పనిసరిగా ఓటు హక్కు పొందాలని తహశీల్దార్ కె.స్లీవజోజి సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ నెల 23న డిగ్రీ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీల విజేతలకు నగదు బహుమతులు అందచేశారు. అనంతరం సీనియర్ ఓటర్లు ఎస్.రాధాకృష్ణమూర్తి, కె.రామచంద్రరావు, బి.సత్యనారాయణ, త్రినాధరావును తహశీల్దార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ప్రసాద్‌బాబు, రెవెన్యూ సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నూజివీడు : నీతి, నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర అన్నారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీసారథి ఇంజినీరింగ్ కళాశాల సమావేశ మందిరంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబ్ కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కు పొందాలన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓటు నమోదు కేంద్రాల్లో ధృవీకరణపత్రాలు అందించి ఓటు పొందాలన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం డాక్టర్ ఎంఆర్.అప్పారావు కాలేజ్ ఆఫ్ పీజీ స్టడీస్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్-1, ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ వి.వెంకటరాము జెండాఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ పీజీ సెంటర్ నుండి ప్రారంభమై పట్టణంలోని పెద్దగాంధీ బొమ్మ సెంటర్, చిన్న గాంధీ బొమ్మ సెంటర్, హనుమాన్ జంక్షన్ రోడ్డు, సబ్ కలెక్టర్ కార్యాలయం మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి డాక్టర్ ఎస్‌కె.అన్వర్‌బాష, డాక్టర్ టి.నాగరాజు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టి.నరసాపురం : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని ఎంపిడిఒ ఎన్‌టి.స్వామి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఓటర్లు కొరివి వీరయ్య, లింగారెడ్డి వెంకటేశ్వరరావును సన్మానించారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు ఉదయ్, రాధాకృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు నరసమాంబ, విఆర్‌ఒ వి.గోపి పాల్గొన్నారు.

గణపవరం : ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ ఓటర్లను తహశీల్దార్ కృష్ణస్వామి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా 56 పోలింగ్ కేంద్రాల వద్ద సీనియర్ ఓటర్లను సన్మానించి ప్రతిజ్ఞ చేయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గణపవరం ఉప సర్పంచి, వైసిపి మండల అధ్యక్షులు దండు రాము, విఆర్‌ఒలు, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ ఎస్ఎస్.శాంతి ఆధ్వర్యంలో బుట్టాయగూడెంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నెహ్రూ బొమ్మ సెంటర్లో మానవహారం, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గంగరాజు, జూనియర్ అసిస్టెంట్ రమ్య, జూనియర్ కళాశాల విద్యార్థులు, ఆర్ఐ తెల్లం లక్ష్మి, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

దళిత రైతులకు పట్టాలివ్వాలి

జంగారెడ్డిగూడెం:చింతలపూడిలో దళిత రైతులకు శాశ్వతపట్టాలు ఇచ్చేందుకు అసైన్డ్ కమిటీ తీర్మానం ఆమోదించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జవరపు రవిప్రకాష్ ఎమ్మెల్యే ఎలిజాను కోరారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన రాష్ట్ర దళిత సేన నాయకులు లింగపాలెం మండలం తోచిలకరాయుడుపాలేనికి చెందిన పార్వతి గండి చెరువు పక్కన బండి దారి పోరంబోకు భూమి ఆర్ఎస్ నెంబర్37లో సుమారు 16 మంది దళిత రైతు కుటుంబాలు సాగు చేసుకుంటూ జీవిస్తున్నాయని తెలిపారు. సుమారు 50 సంవత్సరాలుగా సాగు చేసుకుని జీవిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకూ శాశ్వత పట్టాలు రెవెన్యూ అధికారులు ఇవ్వలేదని, పట్టాల కోసం ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారని, ఎమ్మెల్యే చొరవ తీసుకుని అసైన్డ్ కమిటీ ద్వారా ఆమోదం చేసి దళిత రైతులకు సాగు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే ఎలిజా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో దళిత సేన చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు లక్కపాము చంటి, న్యాయవాది లక్కపాము చైతన్య, లింగపాలెం మండల దళిత సేన అధ్యక్షులు బుల్లా రవికుమార్, నూజివీడు నియోజకవర్గ దళిత సేన అధ్యక్షులు ఇదియా, దళిత రైతులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఉప్పలమెట్ట విద్యార్థుల ఎంపిక

జంగారెడ్డిగూడెం:జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు స్థానిక ఉప్పలమెట్ట అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ పి.అరుణ తెలిపారు. ఎంపికైన ఐదుగురు విద్యార్థినులు పిల్లి ప్రియాంక, కె.రమ్య, సునీత, కె.రాజ్యలక్ష్మి, కె.భవానిని బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అండర్-19 విభాగంలో కడపలో నిర్వహించిన 66వ సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో, పెదవేగిలో జరిగిన బేస్ బాల్ పోటీల్లో జంగారెడ్డిగూడెం అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. చదువులోనూ తమ విద్యార్థులు ప్రతిభను కనబరుస్తున్నారని కొనియాడారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ఇచ్చిన పీడీ కె.విజయలక్ష్మిని, పిఇటి, కె.వెంకటలక్ష్మి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, తల్లిదండ్రులను ప్రిన్సిపల్ పి.అరుణ, వైస్‌ప్రిన్సిపల్ పి.సుజాత, ఉపాధ్యాయులు సత్కరించారు.

అసంబద్ధంగా ఉపాధ్యాయుల పని విభజన : సాబ్జీ

ఉంగుటూరు:అసంబద్ధంగా చేపడుతున్న ఉపాధ్యాయుల పని విభజనను ఉపసంహరించాలని, సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎంఎల్‌సి షేక్ సాబ్జీ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని యర్రమళ్లలో యుటిఎఫ్ ఉంగుటూరు కార్యవర్గ సమావేశం అధ్యక్షులు ఉనుముల రాంబాబు, డాకి జోగినాయుడు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ డిఎలు విడుదల చేయాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శీతాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు హరికృష్ణ, కోశాధికారి ఒ.ఆనంద్‌కుమార్, జిల్లాకౌన్సిల్ సభ్యులు అల్లు శ్రీను పాల్గొన్నారు.

జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యులుగా షేక్ సుభానీ

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు, వైసిపి నాయకులు షేక్ సుభానీ జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూజివీడు ఎంఎల్‌ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిముల అభివృద్ధి కేవలం వైసిపితోనే సాధ్యమని, శక్తివంచన లేకుండా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పల్లగాని నరసింహారావు, షేక్ నాగుల్‌మీరా, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I GUNNAM CHIRANJEEVI SRINIVASU S/o. **Rattaiah**, Resident of Alampuram Village, Pentapadu Mandalam W.G.Dist Andhra Pradesh . Have changed My father Name from **GUNNAM RADHA RATTAYYA** (old Name) to **GUNNAM RATTAIAH** (New Name) Hence after All My Documents (passport, Aadhar etc.,) and Correspondence will continue with my Name **Gunnam Chiranjeevi Srinivasu S/o. Gunnam Rattaiah**

CHANGE OF NAME

I REDDY YESU BABU, S/o. Simhachalam, D.No. 8-90, Velamapeta, Near Ramalayam, Ganapavaram, Eluru District, A.P. 534 198, have changed my name from **REDDY YESU** (Old Name) to **REDDY YESU BABU** (New Name). Hence after all my documents (Passport etc.,) and correspondence will continue with my New Name **REDDY YESU BABU,** Ganapavaram, Cell: 9885970336.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి కార్యాలయము, వరంగల్ జిల్లా, హన్మకొండ
మధ్యవర్తిత్వం పిటిషన్ నెం. 283 of 2022

బిట్వీన్:
M/s. మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, హన్మకొండ బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ ఫోర్‌మెన్/ సీనియర్ బ్రాంచ్ మేనేజరు శ్రీ యం.కృష్ణారావు ...డిస్‌ప్యూటెంట్
మరియు
శ్రీ యం.వెంకటపతి మరియు ఇతరులు -అపోనెంట్స్

అపోనెంట్ నెం.8:
గుట్ల డేవిడ్ రాజాశేఖర్, తండ్రి: తిమెతి, అడ్రస్: ఇంటి నెం. 11-15-37, పోతులవారి వీధి, గునుపూడి, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పైన తెలిపిన డిస్‌ప్యూటెంట్ కంపెనీ వారు మొదటి అపోనెంట్ నెం. 1 నుండి 11 గురిపై చిట్ నెం. LT2VHK-34 లో బకాయి **రూ. 40,07,600/-లు** రాబట్టుకొనుటకు పైన తెలిపిన మధ్యవర్తిత్వం పిటిషన్ దాఖలు చేసినారు. ఇప్పటివరకు రెండు వాయిదాలలో డిప్యూటీ చిట్ రిజిస్ట్రార్/ ఆర్బిట్రేటర్ కార్యాలయము నుండి నోటీసులు పంపినా కూడా మీరు హాజరు కాలేదు. కావున మీరు **తేది. 10-02-2023 రోజున ఉదయం 11.00 గంటలకు** స్వయముగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరు కావలెను. మీరు హాజరు కాని యెడల సంబంధిత రికార్డులు మరియు క్లైయిమ్ పిటిషన్ పరిశీలించి డిస్‌ప్యూటెంట్ వాదన విని అవార్డు సర్టిఫికెట్ ఇవ్వబడును అని తెలియజేయడమైనది.

జిల్లా రిజిస్ట్రార్, వరంగల్
సం/- **డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్**
స్థలం: **O/o. డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్**
(జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం)
హన్మకొండ వడ్డేపల్లి 100 ఫీట్ రోడ్డు,
తేది:25-1-23 హన్మకొండ, హన్మకొండ జిల్లా

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 1/2008 in
I.A. No. 562/2022 in **O.S. No. 192/2008**

బిట్వీన్:
ప్రత్తిపాటి వెంకటరత్నం @ గాంధీ -వాది
మరియు
ప్రత్తిపాటి వెంకటరావు, వగైరాలు -రెస్పాండెంట్

టు:
5వ రెస్పాండెంట్:
ప్రత్తిపాటి గిరికుమార్, తండ్రి: ప్రత్తిపాటి మురళీధరరావు, పోస్ ఆఫీసు వద్ద, పోతవరం గ్రామము, నల్లజర్ల మండలము, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వాది, ప్రత్తిపాటి వెంకటరావు వగైరాలపై చేసిన పై నెంబరు దావాలో, పిటీషన్లపై మీకు వాది కోర్టు ద్వారా, పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు కావాలని తీసుకొనకుండా నిరాకరించినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీ పై ఈ పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు యిచ్చినందున, మీరు స్వయంగాను, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు **దివి. 30-01-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ, తాడేపల్లిగూడెం

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 1/2008 in
I.A. No. 561/2022 in **O.S. No. 192/2008**

బిట్వీన్:
ప్రత్తిపాటి వెంకటరత్నం @ గాంధీ -వాది
మరియు
ప్రత్తిపాటి వెంకటరావు, వగైరాలు -రెస్పాండెంట్

టు:
5వ రెస్పాండెంట్:
ప్రత్తిపాటి గిరికుమార్, తండ్రి: ప్రత్తిపాటి మురళీధరరావు, పోస్ ఆఫీసు వద్ద, పోతవరం గ్రామము, నల్లజర్ల మండలము, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వాది, ప్రత్తిపాటి వెంకటరావు వగైరాలపై చేసిన పై నెంబరు దావాలో, పిటీషన్లపై మీకు వాది కోర్టు ద్వారా, పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు కావాలని తీసుకొనకుండా నిరాకరించినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీ పై ఈ పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు యిచ్చినందున, మీరు స్వయంగాను, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు **దివి. 30-01-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ, తాడేపల్లిగూడెం

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 1/2008 in
I.A. No. 560/2022 in **O.S. No. 192/2008**

బిట్వీన్:
ప్రత్తిపాటి వెంకటరత్నం @ గాంధీ -వాది
మరియు
ప్రత్తిపాటి వెంకటరావు, వగైరాలు -రెస్పాండెంట్

టు:
5వ రెస్పాండెంట్:
ప్రత్తిపాటి గిరికుమార్, తండ్రి: ప్రత్తిపాటి మురళీధరరావు, పోస్ ఆఫీసు వద్ద, పోతవరం గ్రామము, నల్లజర్ల మండలము, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వాది, ప్రత్తిపాటి వెంకటరావు వగైరాలపై చేసిన పై నెంబరు దావాలో, పిటీషన్లపై మీకు వాది కోర్టు ద్వారా, పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు కావాలని తీసుకొనకుండా నిరాకరించినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీ పై ఈ పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు యిచ్చినందున, మీరు స్వయంగాను, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు **దివి. 30-01-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ, తాడేపల్లిగూడెం

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 1/2008 in
I.A. No. 563/2022 in **O.S. No. 192/2008**

బిట్వీన్:
ప్రత్తిపాటి వెంకటరత్నం @ గాంధీ -వాది
మరియు
ప్రత్తిపాటి వెంకటరావు, వగైరాలు -రెస్పాండెంట్

టు:
5వ రెస్పాండెంట్:
ప్రత్తిపాటి గిరికుమార్, తండ్రి: ప్రత్తిపాటి మురళీధరరావు, పోస్ ఆఫీసు వద్ద, పోతవరం గ్రామము, నల్లజర్ల మండలము, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వాది, ప్రత్తిపాటి వెంకటరావు వగైరాలపై చేసిన పై నెంబరు దావాలో, పిటీషన్లపై మీకు వాది కోర్టు ద్వారా, పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు కావాలని తీసుకొనకుండా నిరాకరించినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీ పై ఈ పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు యిచ్చినందున, మీరు స్వయంగాను, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు **దివి. 30-01-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ, తాడేపల్లిగూడెం

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 1/2008 in
I.A. No. 564/2022 in **O.S. No. 192/2008**

బిట్వీన్:
ప్రత్తిపాటి వెంకటరత్నం @ గాంధీ -వాది
మరియు
ప్రత్తిపాటి వెంకటరావు, వగైరాలు -రెస్పాండెంట్

టు:
5వ రెస్పాండెంట్:
ప్రత్తిపాటి గిరికుమార్, తండ్రి: ప్రత్తిపాటి మురళీధరరావు, పోస్ ఆఫీసు వద్ద, పోతవరం గ్రామము, నల్లజర్ల మండలము, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వాది, ప్రత్తిపాటి వెంకటరావు వగైరాలపై చేసిన పై నెంబరు దావాలో, పిటీషన్లపై మీకు వాది కోర్టు ద్వారా, పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు కావాలని తీసుకొనకుండా నిరాకరించినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీ పై ఈ పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు యిచ్చినందున, మీరు స్వయంగాను, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు **దివి. 30-01-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ, తాడేపల్లిగూడెం

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 1/2008 in
I.A. No. 565/2022 in **O.S. No. 192/2008**

బిట్వీన్:
ప్రత్తిపాటి వెంకటరత్నం @ గాంధీ -వాది
మరియు
ప్రత్తిపాటి వెంకటరావు, వగైరాలు -రెస్పాండెంట్

టు:
5వ రెస్పాండెంట్:
ప్రత్తిపాటి గిరికుమార్, తండ్రి: ప్రత్తిపాటి మురళీధరరావు, పోస్ ఆఫీసు వద్ద, పోతవరం గ్రామము, నల్లజర్ల మండలము, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వాది, ప్రత్తిపాటి వెంకటరావు వగైరాలపై చేసిన పై నెంబరు దావాలో, పిటీషన్లపై మీకు వాది కోర్టు ద్వారా, పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు కావాలని తీసుకొనకుండా నిరాకరించినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీ పై ఈ పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు యిచ్చినందున, మీరు స్వయంగాను, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు **దివి. 30-01-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ, తాడేపల్లిగూడెం

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
భీమవరం శాఖ, డి.నెం.2-1-39, రామ్స్ ప్లాజా, జె.పి. రోడ్డు, భీమవరం - 534202.
ఫోన్ నెం.:08816-222540, 224124/125, ఇ-మెయిల్ : iob1091@iob.in

స్వాధీనతా ప్రకటన
[స్థిరాస్తి కొరకు - అనుబంధం IV - రూల్8(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు : లేటు శ్రీ సబ్బిశెట్టి డివివిపి శ్రీనివాస రావు,** డోర్ నెం.3-101, కొత్త రామాలయం దగ్గర, ఏలూరుపాడు గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534236 (ఇకపై 'ఋణగ్రహీతలు'గా సూచిస్తారు).

చట్టబద్ధ వారసులు : 1) శ్రీమతి శ్రీరామలక్ష్మి, భర్త : లేటు శ్రీ సబ్బిశెట్టి డివివిపి శ్రీనివాసరావు, 2) శ్రీ సబ్బిశెట్టి హరీష్, తండ్రి : లేటు శ్రీ సబ్బిశెట్టి డివివిపి శ్రీనివాస రావు, 3) శ్రీ యు బి ప్రకాష్, తండ్రి : లేటు శ్రీ సబ్బిశెట్టి డివివిపి శ్రీనివాస రావు, డోర్ నెం.3-101, కొత్త రామాలయం దగ్గర, ఏలూరుపాడు గ్రామం, కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534236. **మరణించిన ఋణగ్రహీత శ్రీ సబ్బిశెట్టి డివివిపి శ్రీనివాస రావు యొక్క ఇతర చట్టపరమైన వారసులందరూ** బ్యాంకుకు వెల్లడించలేదు. వారు మొత్తం బకాయిపడిన సొమ్ము **ది.31-08-2022 నాటికి రూ.1,15,12,792/- (అక్షరాల ఒక కోటి పదిహేను లక్షల పన్నెండు వేల ఏడు వందల తొంభై రెండు రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారము తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మొ॥నవి** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.01-11-2022న డిమాండు నోటీసు జారీచేయడమైనది.**

(1) ఋణగ్రహీత/ హామీదారులు బకాయిసొమ్ము చెల్లించడంలో విఫలమైనందున, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.24-01-2023న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.

(2) సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటిలావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **ది.31-08-2022 నాటికి బకాయిసొమ్ము మొత్తం రూ.1,15,12,792/- మరియు కాంట్రాక్ట్యువల్ రేటుప్రకారము తదుపరి జమకూడు వడ్డీ మరియు అంగీకరించిన రెస్ట్స్, ఛార్జీలు మరియు డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన తేదీ తరువాత జరిపిన చెల్లింపులు మినహాయించగా స్వాధీనత తేది నాటికి చెల్లించవలసిన బకాయిసొమ్ము రూ.1,21,10,069/- మరియు కాంట్రాక్ట్యువల్ రేటుప్రకారము తదుపరి జమకూడు వడ్డీ మరియు రెస్ట్స్, ఛార్జీలు మొ॥నవి ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** వారి ఛార్జికి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా **ఋణగ్రహీతకు** మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమైనది.

(3) సదరు చట్టంలోని సబ్ సెక్షన్ (8) ఆఫ్ సెక్షన్ 13 యొక్క నిబంధనలు ప్రకారం గడువు సమయంలోపు పూర్తి బకాయిలు చెల్లించి ఋణగ్రహీతలు సెక్యూరిటీలను తిరిగి పొందే వీలును గమనించవలసినదిగా కోరుచున్నాము.

స్థిరాస్తుల యొక్క వివరములు

ఆస్తి 1 : (లేటు శ్రీ సబ్బిశెట్టి డివివిపి శ్రీనివాసరావు పేరున గల ఆస్తి)

ఐటమ్ 1 : (కైకలూరు యస్‌ఆర్‌ఓలోని తేది.12.01.2011 నాటి దస్తావేజు నెం.86/2011 క్రింద ఆస్తి)
ఆర్.యస్.నెం.1786/1 క్రింద ఎ.1.90 సెంట్లు విస్తీర్ణములోని ఎ.0.77 సెంట్లు మరియు ఆర్.యస్.నెం.1783/3లోని ఎ.0.23 సెంట్లు మొత్తం ఎ.1.00 సెంట్లు 0.404 హెక్టార్లు విస్తీర్ణము గల ఫిష్ ట్యాంక్స్ యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : ఇరిగేషన్ బోదె, **దక్షిణం** : నక్కా పాపమ్మ యొక్క భూమి, **పడమర** : డ్రైనేజి బోదె, **ఉత్తరం** : బోధనపు వీర సత్యనారాయణ యొక్క భూమి.

ఐటమ్ 2 : (కైకలూరు యస్‌ఆర్‌ఓలోని తేది.25.06.2009 నాటి దస్తావేజు నెం.1508/2009 క్రింద ఆస్తి)
ఆర్.యస్.నెం.1781/1 క్రింద ఎ.2.24 సెంట్లు ఆర్.యస్.నెం.1782/3లోని ఎ.2.28 సెంట్లు మరియు ఆర్.యస్.నెం.1783/1లోని ఎ.0.20 సెంట్లు, ఆర్.యస్.నెం.1783/5లోని ఎ.0.11 సెంట్లు మొత్తం ఎ.4.83 సెంట్లు 1.956 హెక్టార్ల విస్తీర్ణము గల ఫిష్ ట్యాంక్స్ యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : బోదనపు సత్యనారాయణ యొక్క భూమి, **దక్షిణం** : రెడ్డి గారి యొక్క భూమి, **పడమర** : ఇరిగేషన్ బోదె, **ఉత్తరం** : రోడ్డు.

మొత్తం 2 ఐటమ్స్‌లోని కృష్ణా జిల్లా, కైకలూరు సబ్ రిజిస్ట్రార్, సంతోషపురం గ్రామ పంచాయతి, కలిదిండి వద్ద గల ఎ.5.83 సెంట్ల విస్తీర్ణము గల భూమి.

ఆస్తి 2 : (లేటు శ్రీ సబ్బిశెట్టి డివివిపి శ్రీనివాసరావు పేరున గల ఆస్తి) (కైకలూరు యస్‌ఆర్‌ఓలోని తేది.06.06.2013 నాటి దస్తావేజు నెం.1835/2013 క్రింద ఆస్తి)
కృష్ణా జిల్లా, కలిదిండి మండలం, సంతోషపురం గ్రామం లోని ఆర్.యస్.నెం.1554/1, 1554/2 వద్దగల ఎ.2.76 సెంట్ల విస్తీర్ణము గల ఫిష్ ట్యాంక్స్ యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు** : ఇరిగేషన్ బోది & పెద లంక కెనాల్, **పడమర** : పోట్రు పాండరంగారావు యొక్క ట్యాంక్ భూమి, **ఉత్తరం** : డ్రైనేజి బోది, **దక్షిణం** : పోట్రు విజయ కుమార్ యొక్క ట్యాంక్ భూమి,

ప్రదేశం : భీమవరం
తేది : **24-01-2023**
సం/- అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్